33వ రోజు

దేవుని కృప మీ ద్వారా ప్రవహించనివ్వండి

1 పేతురు 4:10-11

కంఠస్థ వాక్యం - 1 పేతురు 4:10

దేవుని నానావిధమైన కృపవిషయమై మంచి గృహ నిర్వాహకులైయుండి,
ఒక్కొక్కడు కృపావరము పొందిన కొలది ఒకనికొకడు ఉపచారము చేయుడి.

1. దేవుడు మీకు ఇచ్చిన వరములను గుర్తించండి

⇒ దేవుని నానావిధమైన కృపవిషయమై మంచి గృహ నిర్వాహకులైయుండి, ఒక్కొక్కడు కృపావరము పొందిన కొలది ఒకనికొకడు ఉపచారము చేయుడి. - 1 పేతురు 4:10

⇒ దేవుడు అందరినీ ఒకేలా సృష్టించలేదు.

⇒ ఇతరులకు ఉపయోగకరంగా ఉండటానికి మీరు మరొకరిలా ఉండాల్సిన అవసరం లేదు.

⇒ దేవుడు నా జీవితంలో ఉంచిన సామర్థ్యాలు, బలాలు, అనుభవాలు, మంచి లక్షణాలు ఏమిటి?

⇒ సాధారణంగా ప్రజలు దేని కోసం నా దగ్గరకు వస్తారు? (సలహా? ప్రార్థన? ప్రోత్సాహం? సహాయం? నిర్వహణ? వినడం? బోధించడం?)

⇒ ఎలాంటి అవసరం సాధారణంగా నా హృదయాన్ని కదిలిస్తుంది?

⇒ మరీ చిన్నదిగా లేదా సాధారణమైనదిగా అనిపించడం వల్ల నేను ఏదైనా విషయాన్ని విస్మరిస్తున్నానా?

⇒ గతములో నేను దేవునికి ఏ విధముగా ఉపయోగపడ్డాను?

⇒ నాకు దేవుడు ఇచ్చిన వరాన్ని మరొకరి వరంతో పోల్చుకుంటున్నానా?

⇒ ఈ వాక్యాన్ని పూర్తి చేయండి: ఇతరులకు ఆశీర్వాదంగా మారడానికి దేవుడు నాలో ఉంచిన ఒక విషయం...

⇒ **నా ప్రార్థన:** "ప్రభువా, మీరు నా జీవితంలో ఉంచినదాన్ని గుర్తించడానికి సహాయం చేయండి. ఇతరులతో పోల్చుకోవడం నుండి నన్ను విడిపించండి."

2. దేవుడు మీకు ఇచ్చిన వరములను మరొకరి మేలుకోసం ఉపయోగించండి

⇒ పేతురు కేవలం "నీ వరాన్ని గుర్తించు" అని మాత్రమే చెప్పలేదు , "పొందిన వరాన్ని ఇతరులకు మేలు చేయడానికి ఉపయోగించు" అని చెప్పాడు.

⇒ నేను మరింత ఉద్దేశ్యపూర్వకంగా నా వరములను వినియోగించగల విషయాలు ఏవి?

⇒ నేను గమనించినప్పటికీ, ఇంకా స్పందించని అవసరం ఏదైనా ఉందా?

⇒ నా ద్వారా సహాయము పొందగల వ్యక్తి ఎవరు? (ఓపికగా వినడం? ప్రార్థన? ప్రోత్సాహం? సమయం? ఆచరణాత్మక సహాయం? జ్ఞానం? ఆతిథ్యం?)

⇒ సహాయము చేయడానికి ముందు నేను పదవి, బాధ్యత లేదా ప్రత్యేక ఆహ్వానం కోసం ఎదురుచూస్తున్నానా?

⇒ ఒక బాధ్యత తీసుకున్నప్పుడు నేను నమ్మదగిన వ్యక్తిగా ఉంటానా?

⇒ మరింత నమ్మకంగా సేవ చేయడానికి నేను మార్చుకోవాల్సిన ఒక విషయం ఏమిటి?

⇒ **నా ప్రార్థన:** "ప్రభువా, ఇతరుల అవసరాలను గమనించే కళ్లను, స్పందించే హృదయాన్ని, సేవ చేయడానికి సిద్ధమైన చేతులను నాకు ఇవ్వండి."

3. మహిమ, ఘనత దేవునికే చెందనివ్వండి

⇒ ఒకడు ఉపచారము చేసినయెడల దేవుడు అనుగ్రహించు సామర్థ్యమునొంది చేయవలెను. ఇందువలన దేవుడు అన్నిటిలోను యేసుక్రీస్తు ద్వారా మహిమపరచబడును. యుగయుగములు మహిమయు ప్రభావమును ఆయనకుండును గాక. ఆమేన్. – 1 పేతురు 4:11

⇒ నేను పరిచర్య ఎందుకు చేస్తున్నాను?

⇒ ఎవరూ నన్ను గమనించనప్పుడు లేదా నాకు కృతజ్ఞతలు చెప్పనప్పుడు నాకు ఎలా అనిపిస్తుంది?

⇒ నేను కోరుకున్న అవకాశం లేదా గుర్తింపు ఇంకొకరికి వచ్చినప్పుడు నా హృదయం ఎలా స్పందిస్తుంది?

⇒ నేను దేవుడు ఇచ్చే బలంతో పరిచర్య చేస్తున్నానా? లేక నా శక్తితోనే అన్నీ మోస్తున్నానా?

⇒ నేను చేస్తున్న పరిచర్యలో ఆనందం, ఫలితం ఉన్నాయా? లేక అలసట, అసహనం పెరుగుతున్నాయా?

⇒ మరింత ఉన్నతముగా పరిచర్య చేయడానికి నేను ఏదైనా తగ్గించాలా, ఆపాలా, లేక మరొకరితో పంచుకోవాలా?

⇒ దేవుని ద్వారా నేను వాడబడుతన్నప్పుడు ఘనతను తిరిగి ఆయనకే ఇవ్వగలుగుతున్నానా?

⇒ **నా ప్రార్థన:** "ప్రభువా, నమ్మకంగా సేవ చేయడానికి మీ శక్తిని ఇవ్వండి. నా ద్వారా జరిగే మంచి అంతటిలో మీకే మహిమ రానివ్వండి."

గుర్తుంచుకోవాల్సిన మూడు మాటలు:

1. దేవుడు మీకు ఇచ్చిన వరములను గుర్తించండి

2. దేవుడు మీకు ఇచ్చిన వరములను మరొకరి మేలుకోసం ఉపయోగించండి

3. మహిమ, ఘనత దేవునికే చెందనివ్వండి